క్లుప్తంగా

పాఠశాలల అభివృద్ధికి కృషి

ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి



తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో బోర్డు, ఫ్యాన్‌లను పంపిణీ చేసిన పూర్వవిద్యార్థులు

షాబాద్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయాలని తాళ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 2010–11 పూర్వ విద్యార్థులు పాఠశాలకు బోర్డు, 10 ఫ్యాన్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు కావలసిన అవసరాలను దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అందరు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంఘమేశ్వర్‌రెడ్డి, కిరణ్మయి, నాగిరెడ్డి, గ్లోరి, మంజుల, శోభారాణి, లలిత, సీతాబాయి, మొగులయ్య, బాలక్రిష్ణ, దుర్గాభవానీ, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు

షాబాద్: పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకు వచ్చేందుకు ఆర్ కృష్ణయ్య ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ నర్సింహులు, బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి శ్రీశైలం, గౌడ్ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లింగంగౌడ్, బీసీ సేన మండల అధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక



గ్రామ కమిటీ ఎన్నికలో నాయకులు

కొందుర్గు: దర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ డప్పు రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని టేకులపల్లి గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా, కన్వీనర్‌గా శ్రీనివాసులు, కో కన్వీనర్లుగా శ్రీకాంత్, రాజు, జనరల్ సెక్రటరీలుగా భానుప్రసాద్, గణేష్, కార్యదర్శులుగా కుమార్, కల్యాణ్, కోశాధికారిగా కల్యాణ్ ఎన్నికయ్యారు.

కళాశాలకు ప్రహరీ నిర్మించండి

చేవెళ్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలాన్ని కాపాడుకునేందుకు కళాశాల చుట్టు ప్రహరీ నిర్మించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాలకోసం ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని దీనికి ప్రహరీ లేకపోవడంతో కబ్జాకు గురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె జైపాల్, అశోక్, బి శ్రీకాంత్, పి ప్రభాస్, చక్రి, మహేశ్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయం



షాద్‌నగర్: నివాళులర్పిస్తున్న నాయకులు



మొయినాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న ప్రవీణ్‌కుమార్, రత్నం తదితరులు

షాద్‌నగర్: కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎన్ రాజు అన్నారు. ఏచూరి మృతి పట్ల శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలో ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ రాజు మాట్లాడారు.

అరెస్టులు బాధాకరం

నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ ఇంట్లో సమావేశానికి పిలుపునివ్వడంతో పోలీసులు ఎక్కడికక్కడే ముందస్తు అరెస్టులు చేశారు. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అక్రమ అరెస్టులతో బీఆర్‌ఎస్ నాయకుల పోరాటాన్ని ఆపలేరన్నారు.



మొయినాబాద్: బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు



చేవెళ్ల: పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు



కేశంపేట: ఎల్గనమోని అంజయ్యయాదవ్‌తో మాట్లాడుతున్న పోలీసులు



నందిగామ: ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని అరెస్ట్ చేసిన నందిగామ ఎస్‌హెచ్‌ఓ ప్రసాద్



షాబాద్: పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్ నాయకులు



షాద్‌నగర్: మున్సిపల్ చైర్మన్‌ను అరెస్టు చేసిన పోలీసులు

ఓటరు జాబితా విడుదల

మొయినాబాద్: పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఓటరు లిస్టులో ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

కేశంపేట: మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించారు. ఈ జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉంటే నేటి నుంచి 21వ తేదీ వరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడి తెలిపారు. ఎంపీఓ కిష్టయ్య, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రకాశ్ పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: వార్డుల వారీగా ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీ నోటీసుబోర్డుపై పబ్లిష్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ లాలయ్య మాట్లాడారు.

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: ఓటరు లిస్టులో తమ పేర్లు, తప్పొప్పులు సరి చూసుకొని ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 17వ తేదీలోపు తెలియజేయాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు లిస్టులను మండల అధికారులతో కలిసి ఆమె విడుదల చేశారు.



కేశంపేట: ఓటరు జాబితాను చూపిస్తున్న ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి

చిల్లర రాజకీయాలు మానుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: బీఆర్‌ఎస్ నేతలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి నాయకులను రక్షించుకునే పనిలో బీఆర్‌ఎస్ పడిందన్నారు. ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి కోసం బీఆర్‌ఎస్ అగ్రశ్రేణి నేతలందరు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలు పాడి కౌషిక్‌రెడ్డి, అరికపూడి గాంధీల మధ్య వివాదం నెలకొన్న నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు ఆ పార్టీ నేతలను శాంతి భద్రతల దృష్ట్యా కేశంపేట పోలీస్ స్టేషన్‌కు తరలిస్తే ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు పనికిమాలిన రాజకీయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కౌషిక్‌రెడ్డి గుర్తించి పరిష్కరించకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నాడన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ తన ఫాం హౌస్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ప్రజలతో ఏవిధంగా మెలగాలనే అంశంపై శిక్షణా తరగతులు నిర్వహించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో యాదయ్య యాదవ్, బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, సత్యనారాయణరెడ్డి, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణనాథుడి పూజలు

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు పట్టణాల్లో, ఆయాగ్రామాల్లోని వివిధ కాలనీల్లో కొనసాగుతున్నాయి. శుక్రవారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాద్‌నగర్ పట్టణంలోని జీపీ క్వార్టర్స్, గాంధీనగర్ కాలనీతో పాటు పలు కాలనీలో ప్రతిష్టించిన గణనాథులకు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేవెళ్లలోని దేవునిఎర్రవల్లిలో ఎమ్మెల్యే కాలెయాదయ్య, చేవెళ్ల సీఐ శ్రీకాంత్‌రెడ్డి, షాబాద్‌లో ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ప్రత్యేక పూజలు చేశారు.



చేవెళ్ల: దేవునిఎర్రవల్లిలో పూజలో ఎమ్మెల్యే కాలెయాదయ్య, చేవెళ్ల సీఐ శ్రీకాంత్‌రెడ్డి



షాద్‌నగర్: పూజలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



మొయినాబాద్ రూరల్: బాకారంలో..



షాబాద్: పూజలో ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల: రచ్చబండ వినాయకుని పూజలో ..



మొయినాబాద్: సురంగల్‌లో పూజలో భక్తులు

‘అధికార దాహం తీరలేదు’

కేశంపేట: బీఆర్‌ఎస్ నాయకులకు అధికార దాహం తీరలేదని కొత్తూర్, కేశంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు గూడ వీరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడారు. కేశంపేట మండలానికి గతంలో మంచి పేరు ఉండేదని, బీఆర్‌ఎస్ నాయకుల చర్యలతో అప్రతిష్ఠ మూటగట్టుకుందన్నారు. బీఆర్‌ఎస్‌లో గొడవలను ప్రభుత్వంపై రుద్దడం భావ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర శ్రావణ్‌రెడ్డి, లంకాల సురేష్‌రెడ్డి, యెన్నం శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, భాస్కర్‌గౌడ్, రమేష్, కరుణాకర్‌రెడ్డి, గోపాల్, జంగయ్య, రాములు, మనోహర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కొందుర్గు: క్రీడలతో మానసికోల్లాసం పెరగడమే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయొచ్చని తహసీల్దార్ రమేశ్ పేర్కొన్నారు. కొందుర్గు మండలంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. కొందుర్గు జీహెచ్‌ఎం గోపినాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు బాలాజీ, డాక్టర్ స్వాములు, శ్రీను, వినోద్, బాలమణి పాల్గొన్నారు.

కేశంపేటలో..

కేశంపేట: విద్యార్థులు క్రీడల్లో రాణించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల ఇంచార్జి విద్యాధికారి మనోహర్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలు శుక్రవారం ముగియడంతో విజేతలకు ఇన్‌చార్జి విద్యాధికారి మనోహర్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, కేశంపేట క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విద్యావతి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో విద్యార్థుల ప్రతిభ

చేవెళ్ల: నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్–15 బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో చేవెళ్లలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, చైర్మన్ నరేశ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ ఎఎస్‌రావు నగర్‌లో 12వ తేదీన అండర్ 15 బాలాబాలికల విభాగంలో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలలో వివేకానంద పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. భవిష్యత్తులో పాఠశాల నుంచి దేశం గర్వించదగిన క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

నైతిక విలువలతో బోధించాలి

షాబాద్: సమాజానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని, ప్రతీ విద్యార్థికి నైతికవిలువలతో కూడిన బోధన చేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని షాబాద్ ఎంపీడీవో అపర్ణ, తహసీల్దార్ ఎండీ అన్వర్ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా లక్ష్మణ్, జయరాజ్, పోర్లిస్, సింహాద్రినాయుడు, అంజయ్య, అశోక్, స్వప్న, మండల స్థాయిలో20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మనిషికి తల్లి మొదటి గురువైతే, జీవితాన్ని తీర్చి దిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్‌రాథోడ్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్‌రెడ్డి, కృష్ణ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

షాబాద్: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యేలు యెండల లక్ష్మీనారాయణ, కేఎస్ రత్నంలతో కలిసి పార్టీ సభ్య త్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి తెలియజేసి పార్టీలో చేర్పించాలని సూచించారు. చేవెళ్లలో అత్యధిగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించాలని కోరారు. జిల్లా లోని మారుమూల గ్రామాల్లో సైతం సభ్యత్వం చేయించాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ క్షేత్ర స్థాయిలో బలోపేతంగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాము, శ్రీధర్‌రెడ్డి, పీసరి సతీష్‌రెడ్డి, కూతురు మహేందర్, మురళీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, క్యామ నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, వినయ్, ప్రశాంత్, రాజు, సత్యం, శ్రీశైలం, నర్సింహులుగౌడ్,

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు సనివెళ్లి ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాశింబౌలి గ్రామంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి తూర్పు మాధవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



షాబాద్: సభ్యత్వ నమోదును సతీష్‌రెడ్డికి అందజేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం



పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే వీర్లపలి శంకర్

ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్లో మండల విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్న 47 మంది ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో ఉపాధ్యాయులు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యా వ్యవస్థను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించలేకపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి విద్యాధికారి మనోహర్, క్లస్టర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విద్యావతి, తాండ్ర శ్రావణ్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

జయశంకర్ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లయ్య



ఎన్కెపల్లిలో వరి పంటను పరిశీలిస్తున్న డాక్టర్ మల్లయ్య

మొయినాబాద్ రూరల్: రైతులు పంటలు కాపాడుకోవడానికి అధికారుల సూచనలు తప్పని సరిగా పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లయ్య, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మణ్, శాస్త్రవేత్త యమున పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజ్‌నగర్, ఎన్కెపల్లి, చేవెళ్ల మండలంలోని మొడిమాల, రావులపల్లి గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దెబ్బతిన్న పంటలకు అధికారులు సూచించిన మేరకు మందులు వాడాలని పేర్కొన్నారు. భారీ వర్షాలతో అనేక పంటలు నష్టపోయాయన్నారు. ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధా, సునీల్, బాలకోటేశ్వర్‌రావు, రైతులు పాల్గొన్నారు.